పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కాంప్లెక్స్ చైర్మన్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస ప్రభుత్వ పాఠశాలను, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బరాటం కామరాజు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి పాఠ్యాంశాల్లో ఉన్న సమాధానాలను రాబట్టారు. అనంతరం బ్లాక్ బోర్డుపై విద్యార్థులు అవసరమైన పాఠ్యాంశాలను బోధించారు. అలాగే ఎకాడమిక్ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కొళాయిలను మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో ఇటీవల కొంతకాలం నుంచి తాగునీటి పైపులు, కుళాయిలు పాడవడంతో స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు సంబంధిత మెకానిక్ తో మరమ్మతులు చేయించారు. దీంతో ప్రజలకు నీటి కష్టాలు తీరాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు ఉన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న ఎలక్ట్రికల్ ఎస్ఈ

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సోమవారం శ్రీకాకుళం జిల్లా నూతన ఎలక్ట్రికల్ ఎస్ఈఎన్ కృష్ణమూర్తి దేవాలయం నకు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ బయ్యన్నాయుడు, ఎస్ ఎ ఓ తాతాచార్యులు, ఎ ఈ కమల్ హాసన్ పాల్గొన్నారు.

ఎస్ఐగా హరికృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర-మందస: మందస ఎస్.ఐగా ని. హెచ్. హారికృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం సిపిఎస్ నుంచి బదిలీపై ఈయన మందస పోలీసుస్టేషన్‌కు ఎస్.ఐగా వచ్చారు. మందస ఎస్.ఐగా బాధ్యతలు నిర్వహించిన వై.రవికుమార్ శ్రీకాకుళం సిసిఎస్‌కు బదిలీపై వెళ్లారు. వై.రవికుమార్ మందస ఎస్.ఐగా సుమారు ఏడాది పాటు బాధ్యతలు నిర్వహించారు. మందస ఎస్.ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన ధ్యేయమని తెలిపారు.

పవర్ లిఫ్టింగ్‌లో పొందూరు యువకుడి ప్రతిభ

విశాలాంధ్ర-పొందూరు : మండల కేంద్రమైన పొందూరుకు చెందిన గంటా రాజశేఖర్ కు ఈనెల ఐదు నుండి నేపాల్ దేశంలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలు సీనియర్ విభాగంలో విజేతగా నిలిచి బంగారు పతాకాన్ని కైవాసం చేసుకున్నారు. పొందూరులో శిక్షణ పొంది అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభను సాధించడం పట్ల స్థానిక సర్పంచ్ రేగుడు లక్ష్మి, ఉప సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, యంగ్ స్టార్ యూత్ క్లబ్ ప్రతినిధులు మన్యాన వెంకట రావు, పెనం నానాజీ, అనకాపల్లి శివకుమార్, చంద్రశేఖర్‌లు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :ఇటీవల మరణించిన ఎలక్ట్రికల్ వర్కర్ వీరాస్వామి కుటుంబానికి ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రీకల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్స్ ట్రేడ్ యూనియన్ రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందించింది. దాంతో పాటు సయ్యద్ పులిపేర ఒక బియ్యం బస్తాన్ని బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కళ్ళేపల్లి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారు మహమ్మద్ అమీర్ హంజా, వ్యవస్థాపకులు షేక్ మహమ్మద్ ఖాశిం సాహేబ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సురేష్ బాబు, సహాయ కార్యదర్శి కంతేటి శివ రామారావు, ఖాశిం మిత్రమండలి వ్యవస్థాపకుడు కాకర్ల శ్రీను, స్థానిక యూనియన్ అధ్యక్షుడు రంగాల శ్రీనివాస్, కాయ శ్రీను ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఆందోళన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. శ్రీరామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కా. ఎన్ఆర్ దాసరి క్రాంతి భవనంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల డబ్బులను దోచుకుంటున్నారని, మరొకవైపున కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ కార్పొరేట్ల జోబీలు నింపుతున్నారని వారు ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా అక్టోబర్ 12వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశం, 15వ తేదీన ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఇంటికి, షాప్‌కు స్మార్ట్ మీటర్ పెట్టబోతున్నారని, దానికి ఖర్చు పెట్టిన కనెక్షన్ పైన సుమారు రూ.13 వేలు ఉంటుందని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఈ మొత్తాన్ని ప్రజలే చెల్లించాలి అందుకే ప్రతి నెల రూ.120లు నుండి రూ.150లు వరకు 10 సంవత్సరాలు పాటు వినియోగదారుల నుంచి వసూలు చేస్తారని వారు ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలు పెంపుకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సీపీఐ నగర కార్యదర్శి డోల శంకర్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కాల గోవిందరావు, జిల్లా సమితి సభ్యులు లక్కోజి శ్రీనివాసరావు, నిమ్మాడ కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: గిరిజనుల నివసిస్తున్న ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎల్ ఎన్ పేట మండలం మురగడ లోవ, బసమామిడివలస గ్రామాలలో జగనన్న ఇల్లు, మంచినీరు, రోడ్లు, స్వచ్ఛభారత్ పేరుమీద మరుగుదొడ్లు నిర్మించకపోవడం వలన ఆ గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నార న్నారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో వెళ్లి హామీలు ఇచ్చి తిరా గెలిచిన తర్వాత ఆ గ్రామాలు ఎలా ఉన్నాయో, అక్కడ ప్రజలు ఏ విధంగా నివసిస్తున్నారో చూసే పరిస్థితి ఈ పాలకులకు లేకపోవడం దురదృష్టకరమని వారు తెలియజేశారు. తక్షణమే గిరిజనులు నివసిస్తున్న గ్రామాలలో పోడు భూములకు పట్టాలు, జగనన్న కాలనీ పేరు మీద పక్కా ఇల్లు, వారు ఉంటున్న ప్రదేశం వరకు రోడ్లు, స్వచ్ఛభారత్ పేరుమీద మరుగుదొడ్లు నిర్మించాలని, శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆవరణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు పై సమస్యల పైన వినత పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.రాము, ఏఐవైఎఫ్ నాయకులు సింహాచలం, కూర్మయ్య, కృష్ణారావు, రాజారావు, ఆ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వలసలు ఆగాలి... ఉద్యోగాలు కావాలి : యువ గర్జనలో యువత

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: వలసలు ఆగాలి.. ఉద్యోగాలు కావాలని జనసేన పార్టీ పిలుపునిచ్చింది. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వలసలు ఆగాలి- ఉద్యోగాలు కావాలి అనే నినాదంతో జనసేన పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలో గల రామలక్ష్మణ కూడలిలో ఏర్పాటు చేసిన జనసేన యువ గర్జన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు పాల్గొని వారి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వలసలు ఆగాలన్నా, జిల్లా అభివృద్ధి చెందాలన్నా నూతన పరిశ్రమలు నెలకొల్పాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే వలసలు ఆగుతాయన్నారు. అలాగే ప్రతి ఏటా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానని చెప్పి నిరుద్యోగ యువత ఓట్లతో అధికారం చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత వరకు నిరుద్యోగ యువత కు సరైన ఉపాధి కల్పించడంలో, నూతన పరిశ్రమ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

రద్దు చేసిన పాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-పలాస: కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో రద్దు చేసిన పాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్దరించాలని, అలాగే ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో జనరల్ బోగీలను పెంచాలని ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు గోరు వాసుదేవరావు, చెల్లూరు రవిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పలాస రైల్వేస్టేషన్ మేనేజర్ సపన్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రయాణీకులను సమయానికి వారి గమ్యస్థానానికి చేరుస్తున్న రైల్వే సంస్థకు అభినందిస్తున్నామని, అయితే ఎక్స్‌ప్రెస్ రైలుల్లో రెండు జనరల్ బోగీలు ఉంచి మిగిలినవన్నీ రిజర్వు బోగీలుగా నడుపుతుండడం వలన సామాన్య, పేద మధ్య తరగతి ప్రజలు ప్రయాణీంచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందేభారత్ రైలుల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రయాణీంచే విధంగా సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా రైలు టిక్కెట్ల ధరలు ఉండాలని, విమాన చార్జీలతో సమానంగా వందే భారత్ టిక్కెట్లు ఉన్నాయని, వాటిని తగ్గించాల్సిన అవసరముందన్నారు. సంస్కరణల పేరుతో రైల్వేను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని, దాని వలన రైల్వే చార్జీలు పెరగడంతో పాటు రైల్వే ఉద్యోగాలు కూడా నిరుద్యోగులకు రాకుండా పోతాయని అన్నారు. రైల్వే ప్రైవేటీకరణ ఆలోచనలు విరమించుకొని ప్రభుత్వ రంగ సంస్థలోనే కొనసాగించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పవన్, క్రిష్ణ వెంకటేష్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

పేదల అవసరార్థం రైలులో జనరల్ బోగీలు పెంచాలి...

సోంపేటలో : అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో

సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో జనరల్ భోగీలను పెంచాలని వినతి పత్రాలను ఇవ్వాలనే కార్యక్రమంలో భాగంగా సోంపేట రైల్వేస్టేషన్లో స్టేషన్ మాస్టర్‌కు ఏఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. జనరల్ భోగీలను పెంచాలని, కరోనా సమయంలో ఆగిపోయిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని, వందే భారత్ రైళ్లలో టికెట్ ధరలను తగ్గించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అయినింటి. లోకనాథం, పేరాడ లక్ష్మీనారాయణ, సవర జయరాం, జన్ని సోమేశ్ పాల్గొన్నారు.

మత స్వేచ్ఛకు విఘాతం కల్పించవద్దు

- ఘుర్షణలు చేస్తున్న వారి వివరాలివ్వండి
- జిల్లా ఎస్పీ రాధిక స్పష్టం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: మత స్వేచ్ఛకు విఘాతం కల్పించే హక్కు ఎవ్వరికీ లేదని, రాజ్యాంగానికి కట్టుబడి అందరూ నడుచుకోవాలని జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ జి. ఆర్ రాధిక స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ఎస్పీ ను ఆమె చాంబర్ లో క్రిష్టియన్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సువార్త పరిచర్య పట్ల, సువార్తికుల పట్ల, మతో న్మాధులు విఘాతం కలిగిస్తున్నారని తెలిపారు. సువార్తలకు వెళుతున్న వారికి పరిమిషన్ లు కావాలంటూ కొంతమంది ఘుర్షణలకు వస్తున్నారని ఫోరం సభ్యులు తెలియపచడంతో పాటు, జిల్లాలో వలుచోట్ల ప్రార్థనా మందిరాలు నిర్మాణాలు చేపట్టే విషయంలో కూడా వ్యతిరేకంగా కొందరు అడ్డుపడుతున్నారని క్రిష్టియన్ రైట్స్ ప్రొట క్షన్ ఫోరం తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాధిక బదులిస్తూ, మతసామ రస్యానికి విఘాతం కలుగకుండా చర్యలు చేపడతున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు జిల్లాలో ఉన్న డిఎస్పీ లందరకూ ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. సువార్త విషయంలో పరిమిషన్ అంటూ ఘుర్షణలకు ఎదురొచ్చే వారి వివరాలు సేకరించి పోలీస్ వారికి తెలపాలని ఎస్పీ స్పష్టం చేశారు. సువార్త చేస్తున్న వారు కూడా వివాద వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో

సిఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. శామ్యూల్ అరుణ్ కుమార్, సహాధ్యక్షులు ఒంపూరు రమేష్, ప్రధాన కార్యదర్శి పైడి మోజెస్ రాజు, ఫోరం సభ్యులు అహరోన్, తవుడు, పాస్టర్స్ ప్రత్తి పాటి ప్రసాద్, అశీర్ కుమార్, చంద్రశేఖర్, కృష్ణారావు, సంసోను, గాబ్రియేల్, యెషయా తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రిష్టి యన్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం సభ్యులు జిల్లా ఎస్పీ రాధికను సత్కరించారు.

దేశంలోనే సరికొత్త నేరానికి సృష్టికర్త జగన్

- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్
- హిట్లర్ పాలకుడు జగన్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: భారతదేశంలో సరికొత్త నేరానికి సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే అని, విట్ ప్రోకో, సూట్ కేస్ కంపెనీల దేశానికి పరిచయం చేసింది జగన్మోహన్ రెడ్డి అని జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ ఆరోపించారు. సోమవారం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బాబు కోసం మేము అంటూ నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. రాజధాని లేని రాష్ట్రాన్ని, 16 వేల లోటు బడ్జెట్ తో అందిస్తే దాన్ని తీర్చిదిద్ది అమరావతి రాజధానిగా తయారుచేసి అందరూ కూర్చునేందుకు భవనాలు సమకూర్చిన చంద్రబాబా అవినీతిపరుడు అని ప్రశ్నించారు. రింగు లేదు బొంగు లేదు అందులో అవినీతి అంటూ, 30 కోట్లతో ఫైబర్ నెట్ ప్రారంభిస్తే 900 కోట్లు ఆదాయాన్ని సమకూర్చిన అందులోనూ చంద్రబాబుకు అవినీతి అంటగట్టడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. అమరావతిపై మంత్రులు పొంతన లేని మాట్లాడుతూ ఎడారిలా ఉందని ఎద్దేవా చేసేవారు అవినీతి ఎలా జరిగిందో చెప్పాలని నిలదీశారు. నాలుగున్నర ఏళ్లుగా కుర్చీలో కూర్చుని పాలన చేస్తున్నారే మరి స్మశానంలో కూర్చుని ఎందుకు పాలన చేస్తున్నారు అని దుయ్యబట్టారు. చంద్రబాబుపై అవినీతి మరకలు వేయాలని ఈ హిట్లర్ పాలకుడు ప్రయత్నం చేస్తున్నాడని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు అన్నారు. నేతలను జైల్లో పెట్టి పార్టీ క్యాడర్ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్న వైసీపీకి సవాల్ విసిరారు. ఎంతమంది మీదైనా కేసులు

పెట్టుకోండి కేసులు పెడితే రెట్టింపు వేగంతో కార్యకర్తల రోడ్డు ఎక్కుతారని స్పష్టం చేశారు. ఈ నిరసన దీక్షలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ, పైడిరాజు, సజ్జ అజయ్, మెండ దాసు నాయుడు మాట్లాడుతూ 30 లక్షల ఇల్లు ఇస్తామని చెప్పి కనీసం ఒక్క ఇంటిని కూడా ప్రారంభించని అసమర్థ ప్రభుత్వమని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పెట్టే పథకాలను పేర్లు మార్చి పేదవారికి అందించకుండా పక్కదారి పట్టిస్తున్నారని చేయబట్టారు. పార్లమెంటరీ పార్టీ నాయకులు, నియోజకవర్గ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా పట్టణ ప్రధాన రహదారి గుండా లక్ష్మీ నగర్ జంక్షన్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు.

సమగ్ర యాజమాన్యంతో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే వరికి ఆశించిన తెగుళ్ల నివారించవచ్చని జిల్లా వనరుల కేంద్రం సహాయ డైరెక్టర్ సిహెచ్ వెంకటరావు, కేవీకే (ఆమదాలవలస) శాస్త్రవేత్త డాక్టర్ కె నేలవేణి అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో పొలాలను సోమవారం పరిశీలించారు. దోమ ఉధృతిని బట్టి అవసరమైన మందులను వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో వై సూర్యకుమారి మండల వ్యవసాయ అధికారి వై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పసిడి పతకాలతో మెరిసిన సిక్కోలు

శ్రీకాకుళం కరాటే చీఫ్ రెడ్డి ఢిల్లేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం స్థానిక మహాలక్ష్మినగర్ కోలనీలోగల కెన్యూ రియో కరాటే విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకాలతో మెరిసారని శ్రీకాకుళం కరాటే చీఫ్ రెడ్డి ఢిల్లేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్టణం సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లోభాగంగా ఆదివారం జరిగిన పోటీలలో నగరానికి చెందిన కెన్యూ రియో విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారని, కటా, కుమిటీ లలో ఎనిమిది పతకాలను కైవశం చేసుకున్నారన్నారు. ఇందులో స్వర్ణం 02, రజతం 02, కాంస్యం 04 ఉన్నాయన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఏపీ కరాటే చీఫ్ కే. సుమన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేసి భవిష్యత్ లో మరిన్ని పతకాలు సాధించి జిల్లా ఘనమీర్తిని పెంచాలన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ రెడ్డి ఢిల్లేశ్వర రావు ని మహాలక్ష్మి నగర్ కాలనీ దగ్గర గల శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంతో పాటు జిల్లాలో పలువురు వక్తలు అభినందించారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి : మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను గుత్తేదారులు నాణ్యతతో చేపట్టాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు న్యూకాలనీలో నూతనంగా నిర్మించే రహదారి పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రెండున్నరేళ్ల పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నామని, పార్టీలకు అతీతంగా వార్డుల అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. అభివృద్ధి పనులు కలకాలం ఉండే విధంగా గుత్తేదారులు నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగేంద్రకుమార్, కౌన్సిలర్ బొర క్రిష్టారావు, పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ భవానీ, కౌన్సిలర్ సవర సోమేష్, ఎ.ఇ.ఇ అవినాష్, మున్సిపల్ విప్ దుర్గాశంకర్ పండాలు పాల్గొన్నారు. అనంతరం సూదికొండ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల సాగు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం కొంగరాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పలు రకాల కషాయాలను మరియు ద్రావణాలను రైతులచే తయారు చేయించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అరుణ మాట్లాడుతూ ఈరోజు రైతులతో పేడ, మూత్రం ఇంగువ ద్రావణాన్ని తయారు చేయించామని అన్నారు. ఈ ద్రావణాన్ని పంటలపై పిచికారి చేయడం వలన వేరుకుళ్ళు తెగులు నివారించవచ్చునని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలలో వచ్చే పురుగులను తెగుల్లను సమర్థవంతంగా నివారించుకోవచ్చునని తెలియజేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలు పండించడానికి చాలా ఆసక్తి చూపిస్తున్నారునీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్ మరియు హేమలత, పోలీస్ పాల్గొన్నారు.

జీబీఎస్ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని శవసానపుట్టుగ గ్రామానికి చెందిన ఈగల నాగేష్ గులియన్ బ్యారీ సిండ్రోమ్(జి బి ఎస్) అనే వ్యాధితో బాధపడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న రాపాకపుట్టుగ గ్రామానికి చెందిన జనసైనికులు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జనసేన పార్టీ ఇచ్చాపురం నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి రాజు తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. నాగేష్ ప్రస్తుతం విశాఖపట్నం విజేత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.వైద్యం కోసం సుమారుగా 20 లక్షలు వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారనీ కుటుంబ సభ్యులు వివరించారు. మధ్యతరగతికి చెందిన ఆ కుటుంబం కూలి పని చేస్తే తప్ప పూట గడవదు స్థితి కావున దాతలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే మానవత్వంతో స్వచ్ఛంద సేవా సంస్థలు,దాతలు ముందుకు వచ్చి నాగేష్ వైద్య ఖర్చులుకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రీకాకుళం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, తలగాన ఈశ్వర్ రావు, వల్లభ, రామ్మూర్తి, రాజశేఖర్, రామారావు, కామేష్, జగదీష్, కుమార్, సంతోష్, జయరాం సాయి, వెంకట్, సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పల్లె పల్లెకు నాణ్యమైన వైద్యం

సరుబుజ్జిలి మండలంలోని కొత్తకోట గ్రామంలో సోమవారం ఎంపీటీసీ సురవరపు సింహాచలం ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పల్లె పల్లెకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, ఇందులో భాగంగానే అన్ని రకాల వైద్య సదుపాయాలతో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధరణ ఓపిలు, వివిధ టెస్టులు, కంటి ఓపిలు చూడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాణ్యమైన ఆహార పదార్థాలతో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. ఇది కార్యక్రమానికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో దకరవలస గ్రామ సర్పంచ్ ఎస్. తిరుపతిరావు, ఎస్. ఉపేంద్ర, సరుబుజ్జిలి పి హెచ్ సి డాక్టర్ సంతోష్, పి. జ్యోతిర్మయ, స్పెషలిస్ట్ డాక్టర్స్, హెల్త్ సూపర్వైజర్స్, ఎం.ఎల్.హెచ్.పి, ఆశ కార్యకర్తలు, వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు చట్ట ప్రకారం పరిష్కారం చూపాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: స్పందన ఫిర్యాదులు చట్ట ప్రకారం కచ్చితంగా పరిష్కారం చూపాలని, పునరావృతం అవ్వకూడదని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యా లయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తోపాటు అదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో 54 ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలపై ఎస్పీ సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరిని అర్జీల విషయాలు అడిగి తెలుసుకొని సంబందిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులకు తక్షణమే ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించి ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకువాలిన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకార విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుంది బొరసా కలిపించారు.

ప్రకృతి సేద్యంలో మరో ప్రస్థానం దిశగా దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం సింగిపురం, కాగువాడా గ్రామాల్లో ప్రకృతి సేద్యంలో మరో ప్రస్థానం దిశగా మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా రైతులకు కషాయాలు, జీవామృతాలు తయారు చేయు విధానాన్ని నేర్పుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ముఖ్యంగా సుడిదోమ పంటను ఆశించి నాశనం చేస్తుందని, దీని నివారణకు ప్రతి రైతు తొటి కాడ కాషాయాన్ని తయారు చూసుకోవాలన్నారు. ఈ కషాయం కొట్టిన మూడు రోజుల్లో పంట పైన గల దోమ అంతరించి పోతుందని, రైతులు అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ విధానానికి 10 కేజీలు తాటాకుల, 15 లీటర్స్ దేశవాళీ ఆవు మూత్రం మోతాదు సరిపోతుందని అన్నారు. ఈ రెండింటిని కలిపి దంచి ముద్దగా చేసి నాలుగు నుంచి ఐదు పొంగులు వచ్చేవరకు మరిగించాలని, 24 గంటలు పాటు చల్లార్చిన తరువాత ఈ కషాయాన్ని పంటలకు వాడుకోవచ్చు నని చెప్పారు.ఈ కషాయాన్ని చేను పొట్ట దశలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. అదేవిధంగా ఎన్ను వస్తున్న దశలో సప్త ధాన్యంకురా కషాయం మజ్జిగ ద్రావణం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచులు, రైతులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
మంగళవారం 10, అక్టోబరు 2023

305 మంది రోగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : మండలంలోని మాకన్నపల్లి గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా 305 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కిడ్నీ వ్యాధికి సంబంధించి 26, చెవి గొంతు వ్యాధి సంబంధించి ఇద్దరూ, కండ్లకు సంభవించి పరీక్షలు 72 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ సైని దేశయ్య, పలాస మండల ఎంపీడీవో రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి డాక్టర్ అంజలి జనరల్ మెడిసిన్ డాక్టర్ కొడాలి మురళీకృష్ణ డాక్టరు ఎ భాగ్యరాజ్ బోనెల గోపాల్ రుసికేశ్వరారావు సత్యవతి శ్యామలాదేవి ధనలక్ష్మి చెన్నారావు రామారావు పార్వతి ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీని ఆదరించండి

విశాలాంధ్ర-పలాస : వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, టీడీపీని ఆదరించాలని రాష్ట్ర బి.సి సెల్ అధ్యక్షులు లొడగల కామేష్‌యాదవ్ అన్నారు. బాబుతో మేము కార్యక్రమంలో భాగంగా సోమవారం 04, 13, 21 వార్డుల్లో 6, 9, 16 పోలింగ్ బూత్‌ల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా అరెస్టు చేశారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మరో ఆరు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. తమ ప్రభుత్వం వస్తే పేద ప్రజలను ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో కొత్త సత్యం, గొళ్ల చంద్రరావు, చెల్లూరి రామక్రిష్ణ, కొండె నర్సింహం, సకలాభక్తు విశ్వనాధం, భీమ, సి.రమేష్, ఉదయపురం మధు, మురళీ, తిరుపతి, బాబూరావులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రణాళిక తయారుచేయండి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం జగన్నాధపురం పంచాయతీ లో అభివృద్ధి పనులు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని జగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ అన్నారు. సోమవారం జగన్నాధపురం పంచాయతీలో పంచాయతీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పంచాయతీలో పరిశుభ్రత, వీధిలైట్లు, మురికి కాలువల్లో పూడిక తీయించేందుకు, అలాగే పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని వివిధ శాఖలకు చెందిన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలయోగి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జానపద కళాకారుడి కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం మాకన్నపల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు సాలిన అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో యాదవుల సంఘం జిల్లా చైర్మన్ రాపాక చిన్నారావు, పలాస ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతి కుమారి, మండల పంచాయితీ విస్తరణాధికారి మెట్ట వైకుంత రావు, సర్పంచ్ సైని దేశయ్య పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాలిన అశోక్ మృతితో ఆయన కుటుంబం రోడ్డున పడిందని, ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకొనేందుకు కృషి చేస్తామన్నారు. వారితో పాటు ఎంపీటీసీ సభ్యులు కోరాడ నిరోషా ధనరాజ్, ఆర్టీవో సహాయకులు దాసరి వైకుంత రావు, సినీ నటుడు అమ్మ రామకృష్ణ ,గ్రీన్ ఆర్మీ సభ్యులు ప్రదీప్ ,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యాధవ సంఘం నాయకులు పరామర్శ... సాలిన అశోక్ కుటుంబాన్ని పలాస నియోజకవర్గం యాధవ సంఘం నాయకులు లొడగల కామేశ్వరరావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు దడేల్ నర్సింహులు, దాసరి తాతారావు, సంఘం నాయకులు ఉన్నారు.

ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే జగనన్న ధ్యేయం

మండల విఫ్ బొడ్డు అప్పన్న

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమం, ప్రజల ఆరోగ్యం పైనే దృష్టి సారిస్తున్నారని మండల విప్ బొడ్డు అప్పన్న, చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామిలు అన్నారు. సోమవారం మండలంలోగల ఊడికలపాడు ప్రభుత్వ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిభిరం నిర్వహించి డాక్టర్లచే ప్రజలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్ష, బీపీతో పాటు పలు పరీక్షలే నిర్వహించి ఉచితంగా మందులు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలకు కార్పొరేట్ సాయి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని అన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను జల్లెడపట్టి వారి ఇష్టం మేరకు పరీక్షలు నిర్వహించి వైద్యం చేయించడం, వైద్య నిపుణులతో ఆరోగ్యం పట్ల సలహాలు, సూచనలు అందించటం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించి వారిని ఆరోగ్య వంతులుగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అంగన్వాడీలు పౌష్టిక ఆహారప్రదర్శనలను నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన ఆహారం గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ జగనన్న సురక్షలో 500మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. కాగా వైకాపా సీనియర్ నాయకుడు సంపతిరావు రాఘవరావు ఊడికలపాడులో జరుగుతున్న జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జరుగుతున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, మండల విద్యాశాఖాధికారి ఎల్.వి. ప్రతాప్, మండల వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంలో మోడల్స్ పద్ధతిలో పంటలు సాగు

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది ఏ.టి.యం మోడల్ పద్ధతిలో కూరగాయల విత్తనాలను వేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో అదనపు ఆదాయాన్ని వచ్చేలా చేయడమే మోడల్స్ యొక్క ప్రధానం ఉద్దేశ్యమని తెలిపారు. ఈరోజు నిమ్మతొర్లువాడ గ్రామంలో ఏ.టీ.ఎం మోడల్ వేయించామని తెలిపారు. ఇందులో పలు రకాల కూరగాయ పంటలు ఉంటాయని తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. రైతులు నిత్యం ఆదాయాన్ని పొందేలా మోడల్స్ సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అయిన తిరుపతి, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ మరియు రైతు ఆదినారాయణ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడి అదిగమించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మానసిక ఒత్తిడిని అధిగమిస్తేనే సత్ఫలితాలు సాధించగలమని మోటివేషనల్ రిసోర్స్ పర్సన్ (బెంగళూరు) డాక్టర్ జగన్నాధరావు అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో కంప్యూటర్ సైన్స్ ఫైనల్ ఇయర్, ఫార్మసీ విద్యార్థులకు కెరీర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు వ్యక్తిత్వ వికాసము పెంపొందించుకునేలా ప్రణాళిక బాధ్యతగాబద్ధంగా వ్యవహరించాలన్నారు మౌఖిక పరీక్షను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కావలసిన టిప్స్ ను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సివి రమణమూర్తి నాయుడు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.పి నాగోజీ సిఎస్సి కోర్స్ విభాగ అధిపతి ఎస్ భాస్కరరావు ఏఐఎంఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జీపిఎస్‌ను వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర-మందస: ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన జీపిఎస్‌ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు ప్రకటనలో కోరారు. పాత పింఛను విధానం తాప్ప ప్రత్యామ్నాయం ఏదీలేదని, అ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం మండలంలో లోహరిబంద, అంబుగాం, నారాయణపురం, సరియాపల్లి, బాహడపల్లి, బేతాళపురం పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకొని సభ్యత్వ నమోదు చేశారు. కార్యక్రమంలో ఎపిటీఎఫ్ నాయకులు వి.వి.వరప్రసాదరావు, డి.చంద్రశేఖర్, డి.మోహనరావు, ఎస్.మాధవ రావు, పి.పూర్ణచంద్రలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం అక్కుపల్లి మహాత్మగాంధీ పూలే మత్స్యకార గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా ఆయనకు పూర్వవిద్యార్థులు, శిష్యులు నరేష్ గ్రూప్‌నకు చెందిన ప్రిన్సిపాల్‌కు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రతినిధుల సభలో కొత్తూరు నేతలు

విశాలాంధ్ర-కొత్తూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడలో సోమవారం నిర్వహించిన ప్రతినిధుల సభలో పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంకు చెందిన పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కొత్తూరు పియేసియేస్ అధ్యక్షులు ఎమ్మెల్యే రెడ్డిశాంతి ముఖ్య అనుచరులు చింతాడ సూర్యనారాయణ, వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాద్‌రావు, వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లి శ్రీనివాసరావు మండల జే.సి.ఎస్ కన్వీనర్ గండి వలస ఆనందరావు, వైసీపీ. మండల యువ నాయకులు సర్పంచ్ ఏర్లెంకి ధర్మారావు, మైనారిటీ. వర్గ నాయకులు పంకజ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

27వ రోజుకు చేరుకున్న టీడీపీ నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-పలాస: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో కాశీబుగ్గ లో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 27వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబు రావు, లోడగల కామేష్, బడ్డ నాగరాజు,గురిటి సూర్య నారాయణ, సూరాడ మోహనరావు, శశిభూషణరావు, సురేష్, సప్ప నవీన్, సంతోష్, గంగారాం, శసనపురి మురళి, చంద్రరావు, శ్రీను, రామక్రిష్ణ, సత్యం, నర్సింగ్, నర్సింహులు పాల్గొన్నారు.

ఏ.టి.యం మోడల్ పద్ధతిలో కూరగాయలు సాగు

విశాలాంధ్ర-గార: మండలం బూరవల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూరగాయలు సాగు పద్ధతిలో భాగంగా ఏ.టి.ఎం మోడల్‌ను వేయించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాస్టర్ ట్రైనర్ లక్ష్మనాయుడు మాట్లాడుతూ కూరగాయలు సాగులో ఒక పంట వేసుకోవడం వల్ల రైతులకు పురుగులు, తెగులు ఉధృతి తో పాటు ఆదాయం కూడా ఏమీ రాదు. తక్కువ విస్తీర్ణంలో పలు రకాల కాయగూర పంటలను క్రమ పద్ధతిలో వేసుకొని సాగు చేయడం అధిక ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. అన్ని రకాలు పంటలు ఒకే దగ్గర ఉండటం వలన జీవవైవిధ్యం ఉండి పురుగుల ఉధృతి ఉండదని అన్నారు. ఏ.టి.యం మోడల్ అంటే ఎనీ టైం మనీ అని రైతులకు ఈ మోడల్ లో నిత్యం ఆదాయం వస్తుందని తెలిపారు. రైతులు నెలకు ఈ మోడల్ లో ఇరవై వేలు వరకు ఆదాయం పొందేలా ప్రోత్సహిస్తున్నాముఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్ మరియు గనమ్మ పాల్గొన్నారు.

11న ఏపిఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం శ్రీకాకుళంలో పర్యటన

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఈనెల 11 బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్సీపిసీఆర్) సభ్యులు గొండు సీతారాం శ్రీకాకుళం పట్టణంలో పర్యటించనున్నారు. మంగళగిరి నుండి ఆరోజు ఉదయం 9 గంటలకు పట్టణానికి చేరుకోనున్న ఆయన మహాలక్ష్మినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో జరగనున్న అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో పాల్గొంటారు. అనంతరం అదే స్కూల్ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ల ఆదేశాలతో ఏర్పాటు చేస్తున్న విద్యార్థుల ఫిర్యాదుల బాక్స్ ను ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 ని.లకు శ్రీకాకుళం నగర పాలక సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలు సౌజన్యంతో వార్డుల మహిళా సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి 2006, బాల్య వివాహాలు నిషేధ చట్టం, జి.ఓ.నెంబర్.31 పై ఏడు రోడ్ల జంక్షన్ లోగల బాపూజీ కళామందిర్ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలో అమలు జరుగుతున్న పిల్లల ఇమ్యునైజేషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు. సమయానుసారంగ వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లను ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉందని, అనంతరం ఆయన రోడ్ మార్గాన మంగళగిరికి పయనం కానున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

పలాస నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-పలాస/మందస: పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని పలాస నియోజకవర్గ రైతాంగ సమస్యల సాధన కమిటీ, మహేంద్ర చైతన్య రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పలాస ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సీతారాం మూర్తి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఉన్న మందస, పలాస, వజ్రపుకొత్తూరు వ్యవసాయ ఆధారిత గ్రామాలని, రైతాంగం ప్రతి ఏటా జూన్ మొదటి వారంలో ఊబాలు ప్రారంభించి అక్టోబర్ వరకు జరుగుతున్నాయన్నారు. వర్షాలు పూర్తి స్థాయిలో కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ వర్షపాతం కన్నా చాలా తక్కువగా శాతం ఖరీఫ్ కాలం లో వర్షపాతం నమోదైందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తితిలి తుఫానులో నష్టపోయిన కనీసం ఒక పైసా కూడా అందని సుమారు 7 వేలు మంది రైతులు బ్రతుకు. తెరువు కోసం గ్రామాలు విడిచి వలసలు పోయారని, రెండో విడతలో 12 వేలు మందికి కోత విధించారని తక్షణమే సంబందిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీడి రైతు గత నాలుగు ఏళ్ళుగా వారి సమస్యలు అనేక పర్యాయాలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఎందుకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంటలు పాడైనందున రబీ సీజన్ లో అపరాలు చిరు ధాన్యాలు, వేరుశనగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. రైతులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు తక్షణమే మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని, పంటల బీమా అమలు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేస్తున్న వారిలో కొర్ల హేమరావు చౌదరి, మామిడి మాధవరావు, బి కామేశ్వరరావు, ఎం రామారావు, చలపతిరావు, ముకుంద రావు, దుర్యోధనలు ఉన్నారు.

ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం డోకులపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు మందులపై ప్రజలు చిన్నచూపు చూడకూడదని అన్నారు. నిపుణులైన వైద్య బృందం అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డీ సరిత మండల సచివాలయ కన్వీనర్ వంటి కరుణాకర్ ఎంపీటీసీ డిల్లేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పోతయ్య ఎంపీడీవో సిహెచ్ ఈశ్వరమ్మ డిప్యూటీ తాసిల్దార్ గిరిరాజు పంచాయతీ కార్యదర్శి యాదవరాజు వైద్యులు తనిష్ విజయ్ కుమార్ రెడ్డి వైద్య సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : జగనన్న సురక్షపథకం అందరికీ రక్షణగా ఉంటుందని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, సీనియర్ నాయకులు, ప్రముఖ పార్టీ సలహాదారు సంపతిరావు రాఘవరావు దొర అన్నారు. సోమవారం పాలతగాం పంచాయతీ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్‌ల నకిట్ల అప్పన్న, ఎంపీటీసీ ప్రతినిధి అయినటువంటి అట్టాడ అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో శ్రద్ధ తీసుకుని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె చలమయ్య, కార్యదర్శి రాజేంద్ర, విఆర్వో రమణ, డాక్టర్ సుధీర్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ హర్యానా, సచివాలయం సిబ్బంది, ఆశావర్కర్లు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు, పాలతగాం పంచాయతీ వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తూరులో : ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం జరిగింది. గ్రామ సర్పంచ్ గంధవరపు ఈశ్వరి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం అద్వర్యంలో పోషక ఆహారం గల వివిధ తినుబండారాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. శిబిరంలో పలువురు ను వైద్య సిబ్బంది తనిఖీలు.చేసి ఆవసరమొచ్చిన మందులను అందజేశారు.వైసీపీ యువ నాయకులు సర్పంచ్ ఇశ్వరి ప్రతినిధి గంధవరపు నాగేందర్ తదితులు కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించారు.

జాతి ఐక్యతా చిహ్నం తూర్పుకాపు సామాజిక భవన్

తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిసిని

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: యావత్ తూర్పుకాపు జాతి ఐక్యతా చిహ్నంగా నిలిపేందుకు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్మించనున్న తూర్పుకాపు సామాజిక భవన్ నిర్మాణం జరపాలని నిర్ణయించామని రాష్ట్ర తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు సంఘం కార్యాలయంలో ఆదివారం రాత్రి తూర్పుకాపు ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా పిసిని మాట్లాడుతూ కాపుల ఐక్యతకు ఈ భవనం నిదర్శనంగా నిలవాలని ఆయన ఆకాక్షించారు. జిల్లాలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ భవన్ నిర్మాణానికి తమవంతు విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. జనాభా ప్రాతిపదికన లెక్కలు వేస్తే ఉత్తరాంధ్ర లో అత్యధిక శాతం తూర్పుకాపులు ఉన్నారని, అయితే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, తూర్పుకాపులు వెనుకబడి ఉన్నారని ఈ నిర్లక్ష్యభావం నుండి బయటపడేందుకు ఎన్నో ఏళ్ళు నుండి పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నామన్నారు.. శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు అధ్యయన వేదిక అధ్యక్షుడు శాసపు జోగినాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి తలమానికంగా శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు భవన్ నిర్మాణం జరపటానికి అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. సీనియర్ కాపునేత రాడ కైలాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తూర్పుకాపు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, కిల్లారి నారాయణరావు, పి.తమ్మినాయుడు, వాళ్ళ శ్రీరాములు నాయుడు, సురవరం పార్వతి, సెటశ్రీ నాయుడు, అంకడాల తవిటన్న,మక్కా శ్రీనివాస్, పతివాడ సురేష్,దన్నాన మోహన్,లావేటి సుందరరావు, డాక్టర్ సింహాచలం, కురిటి దుర్గారావు, చింతపల్లి జనార్ధనరావు,నేతల అప్పారావు, ప్రముఖ సామాజిక సేవకులు లంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. సామాజిక భవన్ నిర్మాణానికి తమవంతు సహాయంగా గార మండలానికి చెందిన ఉపాధ్యాయుడు కురిటి దుర్గారావు ఇచ్చిన 11,116 విరాళాన్ని కాపునేతలు చేతులమీదుగా అందజేశారు.

ప్రతి కార్యకర్తా చంద్రబాబుతో కలిసి నడవాలి

టీడీపీ పార్టీ పరిశీలికుడు క్రిష్ణారావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తోడుగా నడవాలని తెలుగుదేశంపార్టీ పరిశీలికుడు లోడగల క్రిష్ణారావు అన్నారు. టిడిపి నేత చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం కార్యాలయం వద్ద సోమవారం టెక్కలి నియోజకవర్గ యాదవకుల నాయకులు ఇప్పిలి జగదేష్, కుజ్జ తాతయ్య, కొర్రాయి ధర్మరావు, కొర్రాయి మల్లేష్, యాదవమహిళలు చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యుదవకుల సంఘనాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు 45 సంవత్సరాలు రాజకీయ చరిత్ర కలిగి, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అక్రమంగా అడ్డగోలుగా కేసులు పెట్టి, జైలుకు పంపారని, చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి, సైకో జగన్ రక్షసానందం పొందుతున్నాడని, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని గుర్తుంచుకోవాలని మరో ఆరునెలలలో నిన్ను బీహర్ జైలుకు పంపుతామని హెచ్చరించారు. అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా ప్రతి పక్ష నాయకులను వేధించడం కేసులు పెట్టడం రివైంజ్‌గా మారిందని, త్వరలోనే మా తడాఖా ఏంటో చూపుతామన్నారు. అనంతరం కార్యాలయ అవరణలో ఉన్న చంద్రబాబు పోటోకు పాలాభిషేకం చేసి తప్పిడిగుళ్ళు ద్వారా తమ నిరసనను తెలిపారు. అంతకుముందు యాదవకులసంఘనాయకులంతా చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కొత్తమ్మతల్లి ఆలయంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళ అధ్యక్షరాలు మెండ దామయంతి, టీడీపీ నాయకులు నంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, వాన లక్ష్మి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, మామిడి రాము, మోది రామచంద్రరావు, యాదవకుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షంపై అక్రమ కేసులు! : మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ధరల పెరుగుదల, గ్రామాలలో అభివృద్ధి లేకపోవడం తదితర సమస్యల గురించి తెలుగుదేశం పార్టీ ప్రజలకి తెలియజేస్తున్న క్రమంలో ప్రభుత్వం వార్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో దేశం పార్టీ ఆధ్వర్యంలో తెదేపా నాయకుల, కార్యకర్తలు రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మాట్లాడుతూ దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బస్సు యాత్ర, లోకేష్ యువగలం యాత్రకు ప్రజల్లో వస్తున్న ఆధారణను చూసి ఓర్వలేక తప్పుడు కేసులను బనయిస్తూ ప్రతిపక్షం గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎంతమంది పై ఎన్ని కేసులు పెట్టుకున్న మేము సైతం అంటూ దేశం పార్టీకి సైనికుల వల్లే పనిచేసే కార్యకర్తలున్నారన్నారు. దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసులు నమోదు చేసి జైల్లో పెట్టేటప్పుడు తమ పార్టీకి అండగా నిలిచిన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు తమ నియోజకవర్గ ప్రజల, పార్టీ కార్యకర్తల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ కాలంలో జరిగే ఎన్నికలలో టీడీపీ, జనసేనపార్టీ కూటమిలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమాను వ్యక్తపరిచారు. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే ఈ పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ఏంచేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ, ఉర్లాన వసంత్, బస్వ పరమేష్ రెడ్డి, కె. సాయిప్రతాప్, బస్వ భాస్కరరావు, పీ. శ్రీను, రమణయ్య, రాజమోహన, బి. లలితకుమారి, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనర్హుల పించన్లు రద్దు చేయండి : జేసీకి ఫిర్యాదు

విశాలాంధ్ర-పొందూరు: మండలం గోరింట పంచాయతీలో అర్హత వయసు లేకుండా ఆధార్ కార్డును ట్యాంపరింగ్ చేసి అక్రమంగా వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి బీసీ సెల్ ఆందలవలస నియోజకవర్గ అధ్యక్షులు చింతాడ వాసుదేవరావు జెసి నవీన్ కుమార్ కు జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గతంలో మండల సమావేశంలో ఫిర్యాదు చేశామని ఆగస్టు నెలలో స్పందనలో కూడా ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని జెసికి ఫిర్యాదు చేశారు. జెసి స్పందిస్తూ అక్రమ పింఛన్లపై చర్యలు తీసుకుంటామని హామీ నిచ్చినట్లు వాసుదేవరావు తెలిపారు. చర్యలు లేకుంటే కోర్టుకు ఆశ్రయిస్తామని చెప్పారు.